# అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

సోమవారం 24, ఫిబ్రవరి 2025 | సంపుటి :02 | సంచిక :16 | పేజీలు :05


## లవర్ తో కలిసి మర్డర్ స్కెచ్!

- యువ డాక్టర్ పై హత్యాయత్నం కేసులో బిగ్ ట్విస్ట్
- భార్యే ప్రధాన నిందితురాలని తేల్చిన పోలీసులు
- దాడికి సహకరించిన ఏఆర్ కానిస్టేబుల్..

5

# కాంగ్రెస్ లో బిగ్ ఫైట్

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ కోసం నాయకుల మధ్య పోటీ

- ఉమ్మడి జిల్లా నుంచి పదవులు ఆశిస్తున్న సీనియర్లు
- రేసులో వేం నరేందర్‌రెడ్డి, కొండా మురళి, దొమ్మటి సాంబయ్య, దయాసాగర్ !
- పసునూరి దయాకర్, ఎర్రబెల్లి స్వర్ణ, బండి సుధాకర్‌గౌడ్, నెహ్రూనాయక్ పేర్లు ప్రచారంలో..
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- మార్చి 29తో ముగియనున్న ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం
- పార్టీల బలాబలాలను బట్టి కాంగ్రెస్, మిత్రపక్షాలకు నాలుగు !
- బీఆర్ఎస్‌కు ఒకటి దక్కే అవకాశం
- గులాబీ పార్టీ నుంచి సత్యవతి రాథోడ్ కే మళ్లీ ఛాన్స్

2

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల కోసం అధికార కాంగ్రెస్ పార్టీలో హడావుడి మొదలైంది. మార్చి 29 నాటికి ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. పార్టీల బలాబలాలను బట్టి కాంగ్రెస్ దాని మిత్రపక్షాలకు నాలుగు, బీఆర్ఎస్‌కు ఒకటి దక్కే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటాలోనే తమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని ఎంఐఎం పట్టుబడితే మాత్రం కాంగ్రెస్‌కు మూడు మాత్రమే దక్కనున్నాయి. ఓసీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఒక్కస్థానం దక్కుతుందని కాంగ్రెస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బీసీ నేతలు తమ వర్గానికి రెండు సీట్లు ఇస్తారని ఆశతో ఎదురు చూస్తున్నారు. దీంతో అన్ని వర్గాల్లోనూ ఎమ్మెల్సీ కోసం పోటీ తీవ్రంగా కనిపిస్తోంది. మొత్తంగా 3 సీట్ల కోసం 30 మందికిపైగా పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీపై కన్నేసిన ఆశావాహులు కొందరు ఇప్పటికే ముఖ్యమంత్రితోపాటు పీసీసీ అధ్యక్షుడిని కలిశారు. ఈక్రమంలోనే ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో నేతలు తమ ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయనున్నారు.

— అక్షఅక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి



03

## రేవంత్ కు కేసీఆర్ ఫోబియా

- రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి పోయిండు
- బీఆర్ఎస్ హయాంలోనే మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- మానుకోట, భూపాలపల్లి జిల్లాల్లో పర్యటన



6

## రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గోనెల

## మావోయిస్టు కీలక నేత పుల్సం పద్మ లొంగుబాటు



4

## కాంగ్రెస్, బీజేపీ హోరాహోరీ..

- రెండు టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికపై ఉత్కంఠ
- పోలింగ్ సమయం సమీపిస్తున్న కొద్ది ప్రధాన పార్టీల జోరు
- అభ్యర్థులకు మద్దతుగా అగ్రనేతల పర్యటనలు
- రేపటితో ప్రచారానికి తెర.. ఈనెల 27న పోలింగ్
- ఇవాళ మూడు జిల్లా కేంద్రాల్లో సీఎం రేవంత్‌రెడ్డి సభలు
- నరేందర్‌రెడ్డిని గెలిపించాలంటూ పట్టభద్రులకు విజ్ఞప్తి
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అంటూ విమర్శలు
- కేసీఆర్ కుట్రలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం

4

ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సమయం సమీపిస్తున్న కొద్ది ప్రధాన పార్టీలు జోరు పెంచాయి. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీకి రసవత్తర పోరు నడుస్తోంది. బీజేపీ తరుపున పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు రంగంలోకి దిగగా, అధికార కాంగ్రెస్ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ముమ్మర ప్రచారం చేపడుతున్నారు. ప్రచారానికి ఒక్కరోజు మాత్రమే ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ సమావేశాలు, సభల నిర్వహణతో ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లాయి. ఈక్రమంలోనే ఇవాళ కరీంనగర్, నిజామాబాద్, మంచిర్యాల జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన బహిరంగ సభలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈనెల 27న పోలింగ్ జరగనుంది.

— అక్షరదర్బార్, కరీంనగర్

సోమవారం
24.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## - టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

అక్షరదర్బార్, హనుమకొండ: కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ న్యూస్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ మా ప్రధాన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ముఖ్యంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని, జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే కొత్త విధానం ద్వారైనా స్థలాలు కేటాయించాలని కోరారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అమలు చేయాలని, అన్ని ప్రభుత్వ కార్పోరేట్ ఆసుపత్రుల్లో అమలయ్యే విధంగా చొరవ చూపాలని, కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో మీడియా అకాడమీ విఫలమైందని, వెంటనే కొత్త అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టీవీ రాజుగౌడ్, పి గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐలయ్య, డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సిహెచ్ సోమ నరసయ్య, కే అశోక్, ఎల్ రఘుపతి, కార్యవర్గ సభ్యులు మంద రాజేష్, ఇసంపల్లి రమేష్, సుమన్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



అడిషినల్ కలెక్టర్ వెంకటరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న జర్నలిస్టులు



# పోటాపోటీ

- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ కోసం కాంగ్రెస్‌లో బిగ్ ఫైట్
- ఉమ్మడి జిల్లా నుంచి పదవులు ఆశిస్తున్న సీనియర్లు
- రేసులో వేం నరేందర్‌రెడ్డి, కొండా మురళి, దొమ్మటి సాంబయ్య, దయాసాగర్ !
- పసునూరి దయాకర్, ఎర్రబెల్లి స్వర్ణ, బండి సుధాకర్‌గౌడ్, నెహ్రూనాయక్ పేర్లు ప్రచారంలో..
- షెడ్యూల్ విడుదల చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- మార్చి 29తో ముగియనున్న ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం
- పార్టీల బలాబలాలను బట్టి కాంగ్రెస్, మిత్రపక్షాలకు నాలుగు !
- బీఆర్ఎస్‌కు ఒకటి దక్కే అవకాశం
- గులాబీ పార్టీ నుంచి సత్యవతి రాథోడ్ కే మళ్లీ ఛాన్స్ !

అక్షఅక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల కోసం అధికార కాంగ్రెస్ పార్టీలో హడావుడి మొదలైంది. మార్చి 29 నాటికి ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనుంది. పార్టీల బలాబలాలను బట్టి కాంగ్రెస్ దాని మిత్రపక్షాలకు నాలుగు, బీఆర్ఎస్‌కు ఒకటి దక్కే అవకాశం ఉంది. ఎమ్మెల్యే కోటాలోనే తమకు ఎమ్మెల్సీ ఇవ్వాలని ఎంఐఎం పట్టుబడితే మాత్రం కాంగ్రెస్‌కు మూడు మాత్రమే దక్కనున్నాయి. ఓసీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఒక్కస్థానం దక్కుతుందని కాంగ్రెస్ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బీసీ నేతలు తమ వర్గానికి రెండు సీట్లు ఇస్తారని ఆశతో ఎదురు చూస్తున్నారు. దీంతో అన్ని వర్గాల్లోనూ ఎమ్మెల్సీ కోసం పోటీ తీవ్రంగా కనిపిస్తోంది. మొత్తంగా 3 సీట్ల కోసం 30 మందికిపైగా పోటీ పడుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీపై కన్నేసిన ఆశావాహులు కొందరు ఇప్పటికే ముఖ్యమంత్రిత ◌ోపాటు పీసీసీ అధ్యక్షుడిని కలిశారు. ఈక్రమంలోనే ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో నేతలు తమ ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయనున్నారు.

### ప్రోటోకాల్ సమస్య..

గతంలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసి ఓడిన నేతలకు ఎమ్మెల్సీ పదవులు ఇవ్వకూడదని హైకమాండ్ నిర్ణయించినట్లు తెలిసింది. కాగా, ప్రోటోకాల్ ప్రకారం అలాంటి వారికి ఛాన్స్ ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. ఈక్రమంలోనే జనగామలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఉండటంతో ఆయన చేతిలో ఓడిన డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరికి అక్కడ పదవి అనివార్యమైంది. ఇక పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, స్టేషన్ ఘన్‌పూర్‌లో కాంగ్రెస్ నుంచి పోటీచేసి ఓడిన సింగపురం ఇందిరతో పాటు ఉమ్మడి జిల్లాలకు చెందిన మరికొందరు సీనియర్ నేతల పేర్లు ఎమ్మెల్సీ రేసులో వినిపిస్తున్నాయి. వీరిలో కొందరికి నామినేటెడ్ పోస్టులు దక్కే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి అదృష్టం వీరిలో ఎవరిని వరిస్తుందనేది మరికొద్ది రోజుల్లోనే తేలనుంది.

### మార్చి 10 నుంచి నామినేషన్లు..

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. తెలంగాణలో సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, మీర్జా రియాజుల్ హసన్, శేరి సుభాష్ రెడ్డి, ఎగ్గె మల్లేశంల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఈనేపథ్యంలో ఆయా ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలకు మార్చి 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 10 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. 11న నామినేషన్ల పరిశీలన చేపడతారు. ఉపసంహరణకు 13 వరకు గడువు ఇచ్చారు. మార్చి 20న ఎన్నికలు నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిశాక సాయంత్రం 5 గంటల నుంచి కౌంటింగ్ చేపట్టనున్నారు. కాంగ్రెస్‌కు 3, బీఆర్ఎస్, ఎంఐఎంకు చెరో సీటు దక్కనున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవుల కోసం తీవ్ర పోటీ నెలకొంది.

### రేసులో జిల్లా నుంచి వీళ్లే..

5 ఎమ్మెల్సీల కోసం ఉమ్మడి జిల్లా నుంచి పలువురు సీనియర్ నేతలు పోటీపడుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న సత్యవతి రాథోడ్‌ను ఇటీవలే అధినేత కేసీఆర్ శాసన మండలిలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా నియమించారు. దీంతో మరోమారు ఆమెకే అవకాశం కల్పించనున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇక కాంగ్రెస్ నుంచి సీనియర్ నేత, ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడు వేం నరేందర్‌రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. మంత్రి పదవిపై కన్నేసిన ఆయన ఎమ్మెల్సీ సీటును పొందేందుకు ప్రయత్నిస్తున్నట్లు పార్టీలో ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన గతంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పనిచేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ టికెట్ ఆశించి భంగపడ్డారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు గత కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని వరంగల్ పార్లమెంట్ పరిధిలోని పలువురు ఎమ్మెల్యేలతో కలిశారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. అదేవిధంగా జిల్లా నుంచి మరో సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కొండపల్లి దయాసాగర్, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, గ్రేటర్ వరంగల్ మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ అధికార ప్రతినిధి బండి సుధాకర్‌గౌడ్, డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన గిరిజన నేత, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మెంబర్ నెహ్రూనాయక్ ఎమ్మెల్సీ పదవి ఆశిస్తున్నట్లు సమాచారం.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్,నర్సంపేట : మండలంలోని లక్నేపల్లి గ్రామానికి చెందిన కత్తి దివ్య-వేణు గౌడ్ దంపతుల కుమార్తె చరిష్మా ఫంక్షన్ కి సోమవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు





# చర్లపల్లి విద్యార్థుల ప్రతిభ

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండల స్థాయిలో నిర్వహించిన పఠన, లిఖిత, గణిత ప్రతిభా పాఠవ పోటీల్లో చర్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొని సత్తా చాటి ఎంఈవో హనుమంతరావు చేతుల మీదుగా బహుమతి, సర్టిఫికెట్స్ అందుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, విద్యార్థులు జస్మిత, తనుశ్రీ, అఖిల,రితిక, హరిప్రియ, వశిష్ట భార్గవ, గగన్ వాల్మీకి, హిమాన్స్ రెడ్డి, హర్షిత్, అర్జున్ రెడ్డి, మన్విత్ ఉన్నారు.

# కుమ్మరులు ఏకతాటిపైకి రావాలి

## - శంభునిపేటలో ఆత్మీయ సమ్మేళనం

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ శంభునిపేటలోని మాధవ హాస్పటల్ లో కుమ్మరి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజగోపాల్ ఆకారపు మాట్లాడుతూ కుమ్మరి కులాన్ని సంఘటితం చేయడానికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేస్తూ, ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. కుల వృత్తిని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుంచి ఆధునిక యంత్రాలు అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో చలామణి అవుతున్న వివిధ కుమ్మర సంఘాలన్నీ ఏకతాటిపైకి రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుల అభివృద్ధిలో మేధావుల పాత్ర ఎంతో అవసరమని, అందుకు పలు రంగాల మేధావులు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ చీఫ్ నాంపల్లి శ్రీనివాస్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రమేష్, ప్రముఖ వ్యాపారి విజ్జిగిరి రమేష్ మూర్తి, న్యాయవాది మాధవ శంకర్, కుల సంఘాల ప్రతినిధులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, కందికొండ వేణుగోపాల్ ప్రజాపతి, ఆకారపు మోహన్, సారంగపాణి, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, అధికారులు, వ్యాపారులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న కుమ్మరి కులస్తులు

# రేవంత్‌కు పరిపాల చేతకాదు

- ముఖ్యమంత్రికి కేసీఆర్ ఫోబియా..
- రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి పోయిండు
- బీఆర్ఎస్ హయాంలోనే మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- మానుకోట, భూపాలపల్లి జిల్లాల్లో పర్యటన

అక్షరదర్బార్, మహబూబాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం పీపీపీ మోడ్‌లో నడుస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. పీపీపీ అంటే ఫోబియా, పాలిటిక్స్, పర్సెంటేజ్ అని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోబియా పట్టుకుందని ఎద్దేవా చేశారు. మైక్ పట్టగానే కేసీఆర్‌ను తిట్టడం మించి ఇంకో ఆలోచన రేవంత్ రెడ్డికి రాదని విమర్శించారు. ప్రజా సమస్యలు, రైతుల కష్టాలు వదిలేసి ఎన్నికల ప్రచారానికి నిజామాబాద్ వెళ్లారని ధ్వజమెత్తారు. ఇవాళ మహబూబాబాద్, భూపాలపల్లి జిల్లాల్లో కవిత పర్యటించారు. పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరయ్యారు. కురవి మండలకేంద్రంలోని వీరభద్రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మానుకోటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాపాలన జరగడం లేదని కవిత మండిపడ్డారు. మహిళలకు రూ.2500 ఇవ్వలేదు కానీ ఇచ్చేశామని పక్క రాష్ట్రంలో ప్రకటనలు ఇస్తున్నారని విమర్శించారు.

**ఉచిత బస్సు ప్రయాణం మంచిదే.. కానీ..**

ఉచిత బస్సు ప్రయాణం మంచిదే కానీ మహిళల ఆత్మగౌరవం దెబ్బతినే విధంగా చేయవద్దని చెప్పారు. బస్సుల సంఖ్య పెంచాలి... అప్పుడే మహిళలతో పాటు అందరికీ సీట్లు దొరుకుతాయని కవిత అన్నారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ 12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మొదలుపెట్టిన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని కవిత మండిపడ్డారు. మిర్చి రైతులు కన్నీరు పెట్టే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. కేసీఆర్ హయాంలోనే మహబూబాబాద్ జిల్లా అభివృద్ధి చెందిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని కవిత డిమాండ్ చేశారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కవిత



## కొలుగూరి సుమంత్ కుటుంబాన్ని ఆదుకుంటా

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

అక్షర దర్బార్, దుగ్గొండి : కొలుగూరి సుమంత్ కుటుంబానికి అండగా ఉండి అన్ని విధాలా ఆదుకుంటానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు కొలుగూరి సుమంత్ తండ్రి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి కిందగా సోమవారం ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రమానంద్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తోకల శ్రీనివాస్ రెడ్డి, దుగ్గొండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రల బాబు, నర్సంపేట మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, దుగ్గొండి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు పాల్గొన్నారు.



## సేవాలాల్ మార్గంలో పయనించాలి

**ఎంపీ పోరిక బలరాంనాయక్**

అక్షర దర్బార్, మహబూబాబాద్ : గిరిజనులు సేవాలాల్ మహారాజ్ మార్గంలో పయనించాలని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ అన్నారు. సోమవారం ఇల్లందు పట్టణంలోని సింగరేణి గ్రౌండ్ లో సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ముగింపు వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ఎంపీ పోరిక బలరాం నాయక్ హాజరై మాట్లాడారు. సేవాలాల్ మహారాజు ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ చైర్మన్ రాంబాబు, మున్సిపాల్ చైర్మన్ డీ వెంకటేశ్వర్లు, ప్రేమ్ చంద్, నాగేశ్వర్ రావు,బాణోత్ సుజాత,సుశీల బాయ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ దానియల్, పులి సైదులు, రామారావు, భూక్యా దళ్ సింగ్ నాయక్, ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు

## సమస్యలు తెలిసిన వ్యక్తి సరోత్తంరెడ్డి

**ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి**

**డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్**

అక్షర దర్బార్, పరకాల : ఉపాధ్యాయ సమస్యలు తెలిసిన వ్యక్తి సరోత్తం రెడ్డి అని బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం పరకాల పట్టణంలోని పాఠశాలలో నల్గొండ– వరంగల్– ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ పులి సరోత్తం రెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్దాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యలపై గళం ఎత్తుతూనే ఉన్నారని, జీవో 317పై పోరాడారని, ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని, సమస్యల పరిష్కారానికై పోరాడిన వారిలో సరోత్తం రెడ్డి ముఖ్యులని పేర్కొన్నారు. సరోత్తం రెడ్డి గెలుపే ఉపాధ్యాయుల గెలుపు అని ఉపాధ్యాయులందరూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంతి లాల్, పరకాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు సంగా పురుషోత్తం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిరంగి సంతోష్ కుమార్

## కరాటే పోటీల్లో శ్రీయాన్ ప్రతిభ

హన్మకొండ , అక్షర దర్బార్: హనుమకొండలోని తేజస్విని ఉన్నత పాఠశాల విద్యార్థి సోమ శ్రీయాన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో సత్తా చాటాడు. ఏపీలోని పల్నాడు జిల్లాలో ఆదివారం జరిగిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ 2025 ఈవెంట్ లో కుమిటే విభాగంలో ప్రథమ స్థానం, కటా విభాగంలో తృతీయ స్థానంలో నిలిచి ట్రోఫీ గెలుచుకున్నాడు.



## చదువు మీద దృష్టి సారించాలి..

**పరకాల ఆర్డీవో నారాయణ**



అక్షర దర్బార్, పరకాల : విద్యార్థులు చదువు మీద దృష్టి సారించాలని ఆర్డీవో నారాయణ అన్నారు. సోమవారం పరకాల మండల పరిధిలో పదో తరగతి విద్యార్థులకు ఉత్తీర్ణత, వ్యక్తిత్వ వికాసంపై టీజీడబ్ల్యూ ఆర్ఐఇఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ వీరలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పరకాల ఆర్డీవో నారాయణ హాజరై విద్యార్థులకు చదువుపై అవగాహన కల్పించారు. పరీక్షల్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో రమాదేవి, తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, మోటివేటర్ దిలీప్ కుమార్, హెచ్ఎం సీహెచ్ మధు పాల్గొన్నారు.

## దత్త క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలు

- రేపు గిరిజా కళ్యాణం, ఎల్లుండి రుద్ర హోమం అభిషేకాలు



అక్షరదర్బార్, హనుమకొండ: వరంగల్ నగరంలోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రంలో మహా శివరాత్రి వేడుకలు రెండు రోజులు పాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వరంగల్ దత్త క్షేత్రం ఎక్స్ క్యూటీవ్ ట్రస్టీ వైవీ వామన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీ సచ్చిదానాందేశ్వరా సదాశివుడు సన్నిధిలో శ్రీ గిరిజా కళ్యాణం జరుగుతుందని, అనంతరం భోజనం ఏర్పాట్లు చేశామని తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి సామూహికంగా అభిషేకాలు, సాయంత్రం 6 గంటలకు రుద్ర హోమం, పూర్ణాహుతి, అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో స్వామి వారికీ విశేష్ అభిషేకం, సుగాంధా, పల రస అభిషేకాలు, అలంకరణ, నైవేద్య నివేదన జరిగిన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరుగునని వామన్ రావు తెలిపారు.

## ప్రతి జిల్లాలో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలి

**ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్**

అక్షర దర్బార్, నర్సంపేట : విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని ప్రతి జిల్లాకు ఒక నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలని అశోక్ నగర్ , రుక్మాపూర్ సైనిక్ స్కూల్ లకి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొట్ల నరేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, సైనిక్ పాఠశాలలకు నిధులు కేటాయించి వాటి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అశోక్ నగర్, రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో విద్యార్థుల కోసం పర్మినెంట్ ఆర్మీ డైరెక్టర్, ఆర్మీ ఇన్ స్పెక్టర్లను నియమించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పిడి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి కొమ్మక్క రవి ,సునీత,ప్రశాంత్, వినయ్ రాజు, ప్రసాద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం
24.02.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక




## 62 కిలోల గంజాయి పట్టివేత

**- ముగ్గురు అరెస్టు, ఒకరు పరారీ**

అక్షరదర్బార్, ఆత్మకూర్ : హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం గుడెప్పాడు స్టేజి వద్ద సోమవారం రాత్రి వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో కనబడినట్లు సీఐ సంతోష్ తెలిపారు. ముగ్గురు వ్యక్తులను అదుపు లోకి తీసుకొని విచారించగా వారు ఒడిశా రాష్ట్రానికి చెందిన కనుసుజాన్, అలోక్ ప్రధాన్, మంగు ప్రధాన్, బ్యాగులో 62 కిలోల గంజాయి లభ్యమైందన్నారు. విలువ సుమారు రూ.31 లక్షలు ఉంటుందన్నారు. గంజాయిని స్వాధీనం చేసుకొని, ముగ్గురిని అరెస్ట్ చేశామన్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు తెలిపారు. గంజాయి పట్టివేతలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని వ్యక్తి మృతి



అక్షరదర్బార్, టేకుమట్ల: బైక్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన మారపెల్లి రాజకొమురయ్య(65) తన వ్యక్తి గత పనుల నిమిత్తం ఆదివారం రాత్రి టేకుమట్లకి నడుచుకుంటూ వెళుతున్నాడు. అంకుషాపూర్ యాదవకాలని సమీపంలోకి వెళ్లగానే, అంకుషాపూర్ గ్రామానికి చెందిన బిక్కనూరు సతీష్ బైక్ పై వేగంగా, అజాగ్రత్తగా వచ్చి రాజకొమురయ్యను ఢీకొట్టి వెళ్లిపోయాడు. తీవ్రంగా గాయపడిన రాజకొమురయ్యను స్థానికులు ఎంజీఎంకి తరలించగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి భార్య సమ్మక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

## రెక్కలు కట్టి.. గోనె సంచిలో కుక్కి

**- బంగారం కోసం వృద్ధురాలి దారుణ హత్య**

అక్షరదర్బార్, టేకుమట్ల : టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి శివారు బోయినిపల్లిలో ఓ వృద్ధురాలిని బంగారం కోసం రెక్కలు వెనక్కి కట్టి, గోనె సంచిలో పెట్టి బావిలో తోసి దారుణంగా హత్య చేశారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సోరపాక వీరమ్మ (70) ఈ నెల 19న గర్మిళ్లపల్లికి వెళ్లి కనిపించకుండా పోయింది. గర్మిళ్లపల్లి– బోయినపల్లి రోడ్డులోని ఓ పాత బావి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని వెలికితీయగా వీరమ్మగా గుర్తించారు. బంగారం కోసమే హత్య చేసి ఉంటారని, మృతురాలు కుమారుడు రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు చిట్యాల సీఐ మల్లేష్ యాదవ్ తెలిపారు.

## కాంగ్రెస్, బీజేపీ హోరాహోరీ..

- రెండు టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికపై ఉత్కంఠ
- పోలింగ్ సమయం సమీపిస్తున్న కొద్దీ ప్రధాన పార్టీల జోరు
- అభ్యర్థులకు మద్దతుగా అగ్రనేతల పర్యటనలు
- రేపటితో ప్రచారానికి తెర.. ఈనెల 27న పోలింగ్
- ఇవాళ మూడు జిల్లా కేంద్రాల్లో సీఎం రేవంత్‌రెడ్డి సభలు
- నరేందర్‌రెడ్డిని గెలిపించాలంటూ పట్టభద్రులకు విజ్ఞప్తి
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అంటూ విమర్శలు
- కేసీఆర్ కుట్రలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం

అక్షరదర్బార్, కరీంనగర్: ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సమయం సమీపిస్తున్న కొద్దీ ప్రధాన పార్టీలు జోరు పెంచాయి. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీకి రసవత్తర పోరు నడుస్తోంది. బీజేపీ తరుపున పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు రంగంలోకి దిగగా, అధికార కాంగ్రెస్ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ముమ్మర ప్రచారం చేపడుతున్నారు. ప్రచారానికి ఒక్కరోజు మాత్రమే ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ సమావేశాలు, సభల నిర్వహణతో ప్రచారాన్ని తారాస్థాయికి తీసుకెళ్లాయి. ఈక్రమంలోనే ఇవాళ కరీంనగర్, నిజామాబాద్, మంచిర్యాల జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన బహిరంగ సభలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈనెల 27న పోలింగ్ జరగనుంది.

### సిట్టింగ్ స్థానం నిలుపుకునేలా..

సిట్టింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ఉవ్విలూరుతోంది. ఇందుకోసం పీసీసీ అధినేత సహా రాష్ట్ర మంత్రులంతా 15 జిల్లాల పరిధిలో ప్రచారం ముమ్మరం చేశారు. అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగులు, ఉద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తారంటూ హామీలు ఇస్తున్నారు. అదే సమయంలో ప్రత్యర్థి పార్టీల వైఫల్యాలను ఓటర్లకు అర్థమయ్యేలా వివరిస్తున్నారు. మొదటి ప్రాధాన్యత ఓటే లక్ష్యంగా పెట్టుకున్నారు. మండలాలు, గ్రామాల వారీగా కమిటీలు వేసి ఓటర్లను కలిసే బాధ్యతలను పార్టీ శ్రేణులకు అప్పగించారు. ఓటర్లకు ఒక ఇన్చార్జిని నియమించి ఓటర్ల మెప్పు పొందే పనిలో తలమునకలయ్యారు.

### మూడింట రెండు లక్ష్యం..

పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు బలమున్న స్థానంలో రెండు ఎమ్మెల్సీలను గెలవాలన్న గట్టి పట్టుదలను కమలనాథులు కనబరుస్తున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పులి సరోత్తంరెడ్డిని, కొమరయ్యను, పట్టభద్రుల స్థానానికి అంజిరెడ్డిని బరిలో దింపిన కాషాయం పార్టీ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ప్రత్యర్థులకు తీసిపోకుండా ప్రచారంలో గట్టి పోరాటం కనబర్చుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా ప్రజలకు సరికొత్త హామీలు ఇస్తూ ఇటు ఉపాధ్యాయులను, అటు పట్టభద్రులను తమవైపునకు తిప్పుకోవడానికి ప్రయత్నిస్తోంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మూడింటిలో రెండు స్థానాలను కైవసం చేసుకోవాలని కాశాయదళం భావిస్తుంది.

### బీఆర్ఎస్ పై రేవంత్ ఫైర్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడంలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావు కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పట్టభద్రులు గుండెలపై చేయి పెట్టుకుని ఆలోచించాలని కోరారు. కేసీఆర్ కుటుంబమంతా పట్టభద్రులే...మీరు ఎవరికి ఓటు వేస్తున్నారో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో జరిగిన మంతనాలు ఏమిటో బీఆర్ఎస్ నేతలు చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డిపాజిట్లను పోగొట్టుకుని ఎనిమిది చోట్ల బీజేపీ ఎంపీలను గెలిపించారని ఆరోపించారు. గెలిచిన బీజేపీ ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది ఏమిటో... మోదీ ఇచ్చింది ఏమిటో చెప్పాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## మావోయిస్టు కీలక నేత పుల్సం పద్మ లొంగుబాటు

- ములుగు పోలీసుల ఎదుట సరెండర్
- దివంగత కటకం సుదర్శన్ భార్యగా గుర్తింపు
- 1998లో విప్లవోద్యమంలోకి అడుగు..
- అంచెలంచెలుగా కేంద్ర స్థాయికి ఎదిగిన గంగక్క
- స్వస్థలం తుపాకులగూడెం..

అక్షరదర్బార్, ములుగు: మావోయిస్టు పార్టీ డివిజనల్ కమిటీ సభ్యురాలు పుల్సం పద్మ అలియాస్ ఊరే, అలియాస్ గంగక్క ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. పుల్సం పద్మ దివంగత మావోయిస్టు సెంట్రల్ కమిటీ సభ్యుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ భార్య. ఆమె స్వస్థలం ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం గ్రామం. సీఆర్పీ ప్రెస్ టీమ్, డీకేఎస్‌జెడ్సీ లో డివిజనల్ కమిటీ సభ్యురాలిగా పని చేశారు. మావోయిస్టు సిద్ధాంతాలు వ్యర్థమని గ్రహించి, తన కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని నిర్ణయం తీసుకున్నట్లు ములుగు ఎస్పీ శబరీష్ తెలిపారు.

### పీపుల్స్ వార్ సిద్ధాంతాలకు ఆకర్షితురాలై ..

పేద గిరిజన కుటుంబానికి చెందిన పద్మ తన తల్లిదండ్రులకు పెద్ద కుమార్తె. ముగ్గురు తోబుట్టువులు ఉన్నారు. స్వగ్రామం తుపాకులగూడెం అటవీ ప్రాంతంలో ఉండటంతో ఏటూరునాగారం దళం తరచూ వారి గ్రామానికి వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేది. పీపుల్స్‌వార్ సిద్ధాంతాలకు ఆకర్షితురాలై 1998లో విప్లవోద్యమంలోకి అడుగుపెట్టారు. 2001 వరకు ఏటూరునాగారం దళంలో పార్టీ సభ్యురాలిగా పని చేశారు. 2001లో మహిళా దళానికి బదిలీ అయ్యి 2004 వరకు అక్కడ పనిచేశారు. 2005లో మహిళా దళం కమాండర్‌గా నియమితురాలయ్యారు. అదే ఏడాది కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ ను వివాహం చేసుకొని, ఆనంద్ రక్షణ విభాగానికి బదిలీ అయ్యారు. 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న ఒత్తిళ్ల కారణంగా భర్త ఆనంద్ తో కలిసి బదిలీ అయ్యారు. అదే సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యురాలుగా పదోన్నతి పొంది, ఆనంద్ రక్షణ విభాగంలో డిప్యూటీ కమాండర్‌గా పనిచేశారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అనేక హింసాత్మక ఘటనల్లో పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస కార్యక్రమాల వైపు ఆకర్షితురాలై తన కుటుంబంతో ప్రశాంతమైన జీవితం గడపాలని సంకల్పించుకున్నారు. ఈ సందర్భంగా మిగతా మావోయిస్టు నాయకులు, పార్టీ సభ్యులు పోలీసుల ఎదుట లొంగిపోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి రివార్డ్‌తో పాటు, ప్రభుత్వ పునరావాసం కల్పించి, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. కార్యక్రమంలో ములుగు జిల్లా ఓఎస్డీ మహేష్ బాబాసాహెబ్, డీఎస్పీ రవీందర్ పాల్గొన్నారు.



# లవర్ తో కలిసి మర్డర్ స్కెచ్!

- యువ డాక్టర్ పై హత్యాయత్నం కేసులో బిగ్ ట్విస్ట్
- భార్యే ప్రధాన నిందితురాలని తేల్చిన పోలీసులు
- దాడికి సహకరించిన ఏఆర్ కానిస్టేబుల్..
- ముగ్గురు నిందితుల అరెస్ట్



అక్షరదర్బార్, వరంగల్: వరంగల్‌లో యువ వైద్యుడు డాక్టర్ సుమంత్‌రెడ్డిపై ఇటీవల జరిగిన హత్యాయత్నం ఘటనలో సెన్సేషనల్ ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. కట్టుకున్న భార్యే సుమంత్ రెడ్డి మర్డర్ కోసం ప్లాన్ చేసినట్లు పోలీసులు కనుగొన్నట్లు తెలుస్తోంది. సుమంత్ రెడ్డి భార్య ఫ్లోరా మరియా తన ప్రియుడు సామ్యూల్‌తో కలిసి భర్తను అడ్డు తొలగించుకునేందుకు స్కెచ్ వేయగా, దీనికి ఏఆర్ కానిస్టేబుల్ రాజు సహకరించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందనే వార్త కలకలం రేపుతోంది. ఈముగ్గురు నిందితులను ఇవాళ అరెస్ట్ చేసి మీడియా ఎదుట ప్రవేశపెట్టారు. పోలీసుల కథనం ప్రకారం...

## అసలేం జరిగింది..

ఫిబ్రవరి 19న వరంగల్ – బట్టుపల్లి ప్రధాన రహదారిపై డాక్టర్ సుమంత్‌పై దాడి జరిగింది. కారులో వెళ్తున్న డాక్టర్ సుమంత్ రెడ్డి కారుకు ముగ్గురు వ్యక్తులు కారుకు అడ్డు వచ్చి.. కారును ఆపారు. ఆయనను కారులో నుంచి కిందకు లాగి ఇనుప రాడ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం అక్కడి నుంచి దుండగులు పారిపోయారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని స్థానికుల సహాయంతో కొన ఊపిరితో ఉన్న బాధితుడిని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడికి పాల్పడిన వారు ఎవరు ? వైద్యుడు సిద్దార్థ్‌ను ఎందుకు చంపాలనుకున్నారు ? వ్యక్తిగత కక్ష్యలు ఏమైనా ఉన్నాయా ? లేక గంజాయి బ్యాచ్ ఏమైనా డాక్టర్‌పై దాడికి పాల్పడిందా అన్న కోణంలో లోతుగా దర్యాప్తు చేశారు. అయితే.. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

## ప్లాన్ బీ అమలు..

డాక్టర్ సుమంత్ రెడ్డి సంగారెడ్డిలో కొన్ని రోజులు ప్రాక్టీస్ చేశారు. ఆ సమయంలో అతడి భార్య ఫ్లోరా ఓ జిమ్‌లో జాయిన్ అయింది. అక్కడే ఆమెకు జిమ్ ట్రైనర్ సామ్యూల్ అనే యువకుడు పరిచయమయ్యాడు. వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం మొదలైంది. ఆ విషయం సుమంత్‌కు తెలిసిపోవడంతో వరంగల్‌కు షిఫ్ట్ అయిపోయారు. సుమంత్ కాజీపేటలో క్లినిక్ పెట్టుకున్నారు. ఫ్లోరా రంగశాయిపేటలోని డిగ్రీ కాలేజీలో లెక్చరర్‌గా జాయిన్ అయింది. మరోవైపు ప్రియుడు సామ్యూల్‌తో ఫ్లోరా టచ్‌లోనే ఉంది. భర్త సుమంత్‌ను చంపేస్తే ఇద్దరం కలిసి ఉండవచ్చని ఫ్లోరా, సామ్యూల్ నిర్ణయించుకున్నారు. వీరి మర్డర్ ప్లాన్‌కు ఏఆర్ కానిస్టేబుల్ రాజు సహాయం చేశాడు. సుమంత్ ను చంపి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు స్కెచ్ వేశారు. యాక్సిడెంట్ ప్లాన్ విఫలం అవడంతో ఐరన్ రాడ్లతో కొట్టి చంపేందుకు ప్లాన్ బీ.. వేశారు. ఈనెల 20న రాత్రి కాజీపేట నుండి బట్టుపల్లి బైపాస్ రోడ్డుపై వస్తుండగా ప్లాన్ అమలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.



మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

# వన్య ప్రాణులను రక్షించాలి

## అధికారులకు మంత్రి సురేఖ ఆదేశం

అక్షరదర్బార్, హైదరాబాద్: అటవీ ప్రాంతాల్లో వన్య ప్రాణులను రక్షించే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో రాష్ట్ర వన్య ప్రాణుల సంరక్షణ బోర్డు 8వ సమావేశం నిర్వహించారు. వివిధ అటవీ ప్రాంతాల్లో నిర్మించాలని ప్రతిపాదించిన నాలుగు మొబైల్ టవర్లు, ఇతర ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. కవాల్ టైగర్ రిజర్వు బఫర్ ఏరియాలో పంచాయతీ రోడ్ల నిర్మాణం కోసం సవరించిన ప్రతిపాదనలు ఆమోదం తెలిపారు. బీఎస్ఎన్ఎల్ 4జీ మొబైల్ సెల్ ఫోన్ టవర్లు అంశంలో ఈ ఐదు ప్రతిపాదనపై ఎస్బీడబ్ల్యూఎల్ సమావేశంలో చర్చించారు. గిరిజనుల తరలింపు ఎలా చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు మంత్రి సురేఖ. వారిని వేరే ప్రాంతాలకు తరలిస్తే... 1/70 కింద కల్గే ప్రయోజిత ప్రాంతాలకు తరలిస్తున్నారా? అని ఆరాతీశారు. సంబంధిత చట్ట ప్రయోజిత ప్రాంతంలో కే తరలిస్తున్నట్టు అధికారుల వివరించారు. రాత్రిపూట హెవీ వెహికిల్స్ ను అటవీ రోడ్ల నుంచి అనుమతివ్వొద్దని మంత్రి సూచించారు.



# భార్యాభర్తల మెడపై కత్తి పెట్టి చోరీ

- ఇంట్లో ఉన్న 70 తులాల బంగారు ఆభరణాలు, రూ.8 లక్షల నగదు అపహరణ
- కరీంనగర్ జిల్లాలో దొంగల హల్‌చల్

అక్షరదర్బార్, హుజురాబాద్: కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో భారీ చోరీ జరిగింది. ప్రతాపవాడకు చెందిన రాఘవరెడ్డి ఇంట్లోకి ఆదివారంరాత్రి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. ఇంట్లో ఉన్న రాఘవరెడ్డి, అతని భార్యపై దాడి చేశారు. మెడపై కత్తులు పెట్టి బెదిరించి ఇంట్లో ఉన్న 70 తులాల బంగారు ఆభరణాలు, రూ.8 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. బాధితుల సెల్‌ఫోన్లు తీసుకెళ్లి బయటపడేశారు. విషయం తెలుసుకున్న రాఘవరెడ్డి కుటుంబీకులు గాయపడ్డ ఇద్దరిని చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న సీఐ తిరుమల్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వేలి ముద్రలు, నిపుణులు, డ్వాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నా చావుకు సర్వేయర్ కారణం..

- పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం
- ఆస్పత్రిలో చికిత్స



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రైతు

అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన రైతు భాషిక రవి వయస్సు (40) వ్యవసాయ భూమి వద్ద మండల సర్వే అధికారి లక్ష్మీ ప్రసన్న పక్కవారి భూమి సర్వే నిర్వహిస్తూ నా భూమి సర్వే చేస్తుండగా నా భూమిలో సర్వే నిర్వహించకండి. నాకు రెండు రోజులు సమయం కావాలని సర్వే అధికారిని కోరగా అధికారి ససేమి అంటూ తన భూమిలో సర్వే నిర్వహిస్తూ ఉండగా అధికారులు మరియు కుటుంబ సభ్యుల అందరి సమక్షంలో భాషిక రవి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగింది. పురుగుల మందు తాగిన రవిని అధికారులు మరియు కుటుంబ సభ్యులు 108 లో పరకాల ప్రవేట్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. భాషిక రవి భార్య రమ తెలిపిన వివరాల ప్రకారం ధర్మారం గ్రామానికి చెందిన చంద్రయ్య. దయాకర్. వారి వ్యవసాయ భూములు సర్వే కోసం గత సంవత్సరం సర్వే ఫీజు చెల్లించి సర్వే అధికారిని భూమి వద్దకు తీసుకురాగా అధికారిని సర్వే నిర్వహిస్తుండగా సర్వే పూర్తి స్థాయిలో నిర్వహించకుండా మధ్యలోనే అధికారులు వెళ్లిపోవడం జరిగింది. మళ్లీ నెలల తర్వాత సర్వే నిర్వహించడానికి నడికూడ మండల సర్వే అధికారి లక్ష్మీ ప్రసన్న భూమి వద్దకు వచ్చి నా సొంత భూమిలో హద్దులు ఏర్పాటు చేస్తుండగా అడ్డుకొని నాకు రెండు రోజులు సమయం ఇవ్వండి నేను కూడా సర్వే ఫీజు చెల్లించి సర్వే చేయించుకుంటాను. నా భూమిలో సర్వే చేయకండి అని నా భర్త రవి అధికారిని ఎన్నిసార్లు వేడుకున్నా ఆగకుండా సర్వే నిర్వహిస్తూ హద్దులు ఏర్పాటు చేస్తూ ఉండడంతో అధికారిని సమక్షంలో నా భర్త పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం జరిగిందని నా భర్త మరణిస్తే నా భర్త మృతికి కారణం సర్వేయర్ లక్ష్మీ ప్రసన్న, రైతులు చంద్రయ్య. దయాకర్ లే కారణమని తెలిపారు. దీనిపై స్థానిక రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఏసీబీ వలలో బిల్ కలెక్టర్

## రూ. 45 వేలు తీసుకుంటుండగా పట్టివేత

అక్షరదర్బార్, హైదరాబాద్: లంచం తీసుకుంటూ బిల్ కలెక్టర్ ఏసీబీ అధికారులకు చిక్కాడు. ఈ ఘటన జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో మైలార్ దేవ్‌పల్లి వార్డు కార్యాలయంలో జరిగింది. బిల్ కలెక్టర్ మధు, తన ప్రైవేట్ అసిస్టెంట్ రమేష్ తో కలిసి రూ. లక్ష ఇవ్వకుంటే ప్రాపర్టీ టాక్స్ ఎక్కువ వేస్తానని కంపెనీ యజమాని నుంచి డబ్బులు డిమాండ్ చేశాడు. తాను అంతా ఇచ్చుకోలేనని యజమాని చెప్పగా చివరగా రూ. 45 వేలకు బేరం కుదిరింది. ఈ క్రమంలోనే బాధితుతు ఏసీబీని ఆశ్రయించాడు. వార్డు కార్యాలయంలో బిల్ కలెక్టర్ మధు, అసిస్టెంట్ రమేష్ లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా అధికారులకు పట్టుపడ్డారు. కేసు నమోదు చేసే ఇద్దరిని కోర్టుకు తరలించారు.

# బాధిత కుటుంబాలకు ఝాన్సీ రెడ్డి పరామర్శ..


అక్షర దర్బార్,తొర్రూరు : మండలంలోని మాటేడు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో బాతుక వెంకన్న మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదే గ్రామానికి చెందిన దూదిమెట్ల ఐలయ్య ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. యువజన నాయకులు లింగాల మురళి రోడ్డు ప్రమాదంలో గాయపడగా, వారిని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, మాటేడు మాజీ సర్పంచ్ వల్లపు వెంకన్న శోభ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం
17.02.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# జోరుగా 'బెల్ట్' దందా..!

- 24 గంటలు ఎనీ టైం మందు
- ఎలక్షన్ కోడ్ బేఖాతర్
- నడికూడ మండలంలో యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ
- సిండికేట్ నీడలో మద్యం దందా..
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు



అక్షర దర్బార్, పరకాల : నడికూడ మండలంలో జోరుగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. గ్రామానికి ఐదు నుండి ఏడు వరకు బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్న మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపుల సైడ్ చూడకపోవడంతో బెల్ట్ షాప్ యజమానులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ 24 గంటలు మందు అమ్ముతున్నారు.

### సిండికేట్ లో మాత్రమే తీసుకోవాలి..

నడికూడ మండలంలో రెండు వైన్ షాపులు ఉండగా అందులో ఒకటి సిండికేట్ వైన్ షాప్. బెల్ట్ షాపులకు నిత్యం సిండికేట్ నుండే మందు సరఫరా జరుగుతుంది. సిండికేట్ కాకుండా బయట నుండి మందు వస్తే వెంటనే వారిపై యాక్షన్ తీసుకుంటూ మూడు పువ్వులు ఆరు కాయలుగా సిండికేట్ వైన్ షాపు నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. వైన్ షాప్ కన్నా రెండంతలు ఎక్కువగా బెల్ట్ షాపులోనే అమ్మకాలు జరుగుతున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు.

### బెల్ కొడితే బెల్ట్ షాప్ ఓపెన్.

యువత, రైతులు గ్రామాల్లో మందు దొరకడంతో మందుకు బానిస అవుతున్నారనీ గ్రామాల్లోని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి ఒంటిగంటకు కూడా బెల్ కొడితే బెల్ట్ షాప్ లో మందు దొరుకుతుందని ఇంత జరుగుతున్న అధికారులు అలసత్వం వహించడం వెనుక ఆంతర్యం ఏమిటో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ షాపులను మూసివేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మూడు రోజులు వైన్స్‌లు బంద్

- ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో..
- 25వ తేదీ నుంచి 27 వరకు బంద్

అక్షరదర్బార్, హైదరాబాద్: మందుబాబులకు బ్యాడ్ న్యూస్. ఫిబ్రవరి 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి ఫిబ్రవరి 27వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు మూడు రోజుల పాటు లిక్కర్ దుకాణాలు బంద్ కానున్నాయి. రాష్ట్రంలోని సగానికిపైగా జిల్లాల్లో ఈ నిర్ణయం అమల్లో ఉండనుంది. హైదరాబాద్ నగర శివారు ప్రాంతాల్లో కూడా లిక్కర్ షాపులు క్లోజ్ కానున్నాయి. రాష్ట్రంలోని ఉమ్మడి మెదక్–నిజామాబాద్–ఆదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం–వరంగల్– నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి కూడా ఎలక్షన్ జరగనుంది. ఫిబ్రవరి 27వ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఉమ్మడి ఏడు జిల్లాల్లో మద్యం దుకాణాలు మూతపడనున్నాయి.

# ఫెర్టిలైజర్ షాపుల్లో కలెక్టర్ తనిఖీలు..

- కొనుగోలు వివరాల రిజిస్టర్ల పరిశీలన
- రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశం



మందులను పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా

అక్షరదర్బార్, జనగామ: జిల్లా కేంద్రంలోని కావేరి ఫెర్టిలైజర్స్, సాయిరాం ఫెర్టిలైజర్స్, జేకేఎస్ అగ్రిమాల్ లను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎరువుల విక్రయాలు, రైతుల కొనుగోలు వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి, రోజువారీ విక్రయాల వివరాల గురించి ఆరా తీశారు. రైతులకు కొనుగోళ్ల బిల్లులను తప్పనిసరిగా అందించాలన్నారు. అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అలాగే కనీస మద్దతు ధరకే ఎరువులను విక్రయించాలని స్పష్టం చేశారు. అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలను పరిశీలించి, నకిలీ విత్తనాలను అమ్మరాదని, రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. స్టాక్ నిల్వ చేసే గోదామును పరిశీలించి, యూరియా బస్తాలు, ఇతర ఎరువుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టాక్ నిల్వలకు సంబంధించి వివరాలను బోర్డుపై ఖచ్చితంగా ప్రదర్శించాలన్నారు. సాయిరాం ఫెర్టిలైజర్స్ లో స్టాక్ డిస్ప్లే బోర్డు లేనందున యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆ దుకాణంపై జరిమానా విధించాలని డీఏవోను ఆదేశించారు.

# రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గోనెల రవీందర్ ఎన్నిక

- కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా కోటేశ్వరరావు
- అధ్యక్ష, కార్యదర్శి పదవులకు ఎన్నికలు
- కోశాధికారి ఎన్నిక ఏకగ్రీవం



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్

అక్షరదర్బార్, వరంగల్: రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి పదవులకు సోమవారం ఎన్నిక జరిగింది. వరంగల్ నగరంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్ష, కోశాధికారి పదవులకు ముగ్గురేసి అభ్యర్థులు పోటీ పడగా, కార్యదర్శి పదవి ఎన్నిక ఏకగ్రీవమైంది. ఆసక్తి రేపిన అధ్యక్ష, కోశాధికారి ఎన్నికల్లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గోనెల రవీందర్, కోశాధికారిగా ఇరుకు కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. కార్యదర్శిగా బూరల సత్యనారాయణ ఎన్నిక ఏకగ్రీవమైనట్లు నిర్వాహకులు వెల్లడించారు. అధ్యక్ష పదవికి గోనెల రవీందర్ తో పాటు అంజయ్య, దుబ్బ రమేష్ పోటీ పడగా రవీందర్ కు 85, అంజయ్యకు 32, దుబ్బ రమేష్ కు 32 ఓట్లు లభించాయి. అధ్యక్ష పదవికి పోటీ పడిన ముగ్గురు అభ్యర్థులు కూడా నర్సంపేట డివిజన్ కు చెందిన వారే కావటం గమనార్హం. కోశాధికారి పదవికీ ఇరుకు కోటేశ్వరరావుతో పాటు తక్కలపల్లి యుగంధర్, మర్రి వెంకటయ్య పోటీ పడగా కోటేశ్వరరావుకు 69, యుగంధర్ కు 60, మర్రి వెంకటయ్యకు 20 ఓట్లు లభించినట్లు తెలిసింది. దీంతో మెజారిటీ ఓట్లు పొందిన గోనెల రవీందర్ అధ్యక్షునిగా, కోటేశ్వరరావు కోశాధికారిగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు ప్రకటించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తోట సంపత్ కుమార్, గుజ్జ ప్రభాకర్ రావు ఎన్నికల నిర్వహణ అధికారులుగా వ్యవహరించారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షునిగా గతంలో ఎన్నికైన తోట సంపత్ కుమార్ గత జనవరి 19న అధ్యక్ష పదవి పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఈనెల 19న జరిగిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశం అధ్యక్ష పదవితో పాటు కార్యదర్శి, కోశాధికారి పదవులకూ ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో అసోసియేషన్ సభ్యులు సోమవారం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారిని ఎన్నుకున్నట్లు సమాచారం. అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా ఎన్నికైన గోనెల రవీందర్, బి సత్యనారాయణ, ఇరుకు కోటేశ్వరరావుకు రైస్ మిల్లర్లు, ఇతర వ్యాపారులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

# 46 క్వార్టర్లకు కరెంట్ కట్

- నీటి సరఫరా సైతం..
- అక్షర దర్బార్ ఎఫెక్ట్




అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి భూపాలపల్లి ఏరియాలోని యైటింక్లెయిన్ కాలనీలో ప్రైవేటు వారికి అద్దెకిచ్చిన 46 క్వార్టర్లకు సింగరేణి అధికారులు విద్యుత్ , నీటి సరఫరాను నిలిపివేశారు. భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సంస్థ కేటాయించిన క్వార్టర్లను కొందరు సింగరేణి ఉద్యోగులు సంస్థ నిబంధనలకు విరుద్ధంగా తోటి సింగరేణి ఉద్యోగులకు అదేవిధంగా ప్రైవేటు వారికి అద్దెకు ఇచ్చిన విషయమై అక్షరదర్బార్ లో పలు కథనాలు వచ్చిన విషయం విధితమే .దీంతో సింగరేణి అధికారులు స్పందించి తనిఖీల బృందాలను వేసి తనిఖీలు కొనసాగిస్తున్నారు.ఇప్పటికే రామప్ప కాలనీలో ఉన్న 938 క్వార్టర్లను తనిఖీ పూర్తి చేశారు. ఈ కాలనీలో ప్రైవేటు వారికి అద్దెకిచ్చిన క్వార్టర్లకు 15 రోజుల క్రితం విద్యుత్, నీటి సరఫరా నిలిపివేసిన విషయము విధితమే. డోర్ లాక్ ఉన్న క్వార్టర్ల తలుపులకు పది రోజుల్లో తాము క్వార్టర్ లో ఉన్నట్లు నిరూపించుకోవాలని లేని పక్షంలో అద్దెకిచ్చినట్లు భావించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని డోర్ కు అంటించిన నోటీసులో సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసిన విషయం విదితేమే. ఈ తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి యైటింక్లెయిన్ కాలనీలో 840 క్వార్టర్స్ కార్మికులకు కేటాయించింది ఈ కాలనీలో తనిఖీ పూర్తయింది ఇందులో 515 క్వార్టర్లలో సంస్థ కేటాయించిన సదరు సింగరేణి ఉద్యోగులే నివాసం ఉంటున్నారు 131 క్వార్టర్లను తోటి సింగరేణి ఉద్యోగులకు అద్దెకించారు. 46 క్వార్టర్లను ప్రైవేటు వారికి అద్దెకు ఇచ్చారు. 148 క్వార్టర్లకు తాళాలు వేసి ఉన్నాయి. ఇందులో మెజార్టీ క్వార్టర్లు అద్దెకిచ్చినవే ఉండి ఉంటాయని సింగరేణి అధికారులు అనుమానిస్తున్నారు. ఈ కాలనీలో ముందుగా ప్రైవేటు వారికి అద్దెకిచ్చిన 46 క్వార్టర్లకు విద్యుత్ , నీటి సరఫరా నిలిపి వేశామని భూపాలపల్లి ఏరియా సింగరేణి అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలిపారు

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915